రాగం : తాళం : గానం :

రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి సంగీతం : కె. రామాచారి

# 98. నిదురపోవే

ప ॥ నిదురపోవే తల్లి – నిదురపో నవమల్లి

నిదురపో జాబిల్లి – నిదురపోవమ్మా

జో జో – జో జో ॥ నిదురపోవే ॥

చ ॥ 1 నీ కనుల నీడలో – తొణికెనాకాశమ్ము

ఆటపాటలోన అలసె లోకమ్ము ॥ నిదురపోవే ॥

చ ॥ 2 ఏటి తరగలనడిగి – తోట పూవులనడిగి

కలలు తెచ్చానన్న – కనుమూయవమ్మా ॥ నిదురపోవే ॥